04-12-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - మీకు సద్గురువు యొక్క సహజ వశీకరణ మంత్రము లభించింది, అదేమిటంటే - మౌనంగా ఉంటూ నన్నొక్కరినే స్మృతి చేయండి, ఇదే మాయను ఆధీనంగా చేసుకునేందుకు మహామంత్రము"

**ప్రశ్న:-** శివబాబాయే అందరికన్నా భోళా గ్రాహకుడు – అది ఎలా?

**జవాబు:-** బాబా అంటారు – పిల్లలూ, మీ వద్ద దేహ సహితంగా పాత చెత్త ఏదైతే ఉందో, అది నేను తీసుకుంటాను, అది కూడా మీరు మరణించే సమయానికి చేరుకున్నప్పుడు తీసుకుంటాను. మీ శ్వేత వస్త్రాలు కూడా మరణానికే గుర్తు. మీరు ఇప్పుడు తండ్రిపై బలిహారమవుతారు. తండ్రి మళ్ళీ 21 జన్మల కొరకు మిమ్మల్ని సుసంపన్నులుగా చేస్తారు. భక్తి మార్గంలో కూడా తండ్రి అందరి మనోకామనలను పూర్తి చేస్తారు, జ్ఞాన మార్గంలో కూడా సృష్టి ఆదిమధ్యాంతాల జ్ఞానాన్ని ఇచ్చి త్రికాలదర్శులుగా తయారుచేస్తారు.

**పాట:- భోళానాథునికన్నా అతీతమైనవారు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. ఏ జ్ఞాన రత్నాలైతే లభిస్తున్నాయో, వాటిపై విచార సాగర మంథనము చేసి స్వయంలో ధారణ చేయాలి. జ్ఞాన రత్నాలతో సదా నిండుగా ఉండాలి.
2. తమ నారాయణి నషాలో ఉండాలి, వ్యర్థమైన మాటలను ఎవరితోనూ మాట్లాడకూడదు. అశరీరిగా అయ్యే అభ్యాసము చేయాలి.

## వరదానము:- ఆశీర్వాదము మరియు ఔషధము ద్వారా తనువు-మనసుల అనారోగ్యము నుండి ముక్తులుగా ఉండే సదా సంతుష్ట ఆత్మా భవ

ఎప్పుడైనా శరీరము అనారోగ్యముగా ఉన్నా సరే, ఆ శారీరక అనారోగ్యము వలన మనస్సు డిస్టర్బ్ అవ్వకూడదు. సదా సంతోషములో నాట్యము చేస్తూ ఉన్నట్లయితే శరీరము కూడా బాగైపోతుంది. మనస్సు యొక్క సంతోషముతో శరీరాన్ని నడిపించినట్లయితే రెండింటి ఎక్సర్‌సైజ్ అవుతుంది. సంతోషమనేది ఆశీర్వాదము మరియు ఎక్సర్‌సైజ్ అనేది ఔషధము. కావున దువా (ఆశీర్వాదము) మరియు దవా (ఔషధము), ఈ రెండింటి ద్వారా తనువు–మనసుల అనారోగ్యము నుండి ముక్తులుగా అవుతారు. సంతోషముతో నొప్పిని కూడా మర్చిపోతారు. సదా తనువు–మనసులతో సంతుష్టంగా ఉండాలంటే ఎక్కువ ఆలోచించకండి. ఎక్కువ ఆలోచించటము వలన సమయము వ్యర్థమవుతుంది మరియు సంతోషము మాయమైపోతుంది.

**స్లోగన్:- విస్తారములో కూడా సారాన్ని చూసే అభ్యాసము చేసినట్లయితే స్థితి సదా ఏకరసముగా ఉంటుంది.**

05-12-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - కళ్యాణకారి తండ్రి ఇప్పుడు మీకు ఎటువంటి కళ్యాణాన్ని చేస్తారంటే, ఇక మీరెప్పుడూ ఏడవాల్సిన అవసరం ఉండదు, ఏడవడము అకళ్యాణము మరియు దేహాభిమానానికి గుర్తు"

**ప్రశ్న:-** ఏ నిశ్చితమైన విధిని తెలుసుకొని మీరు సదా నిశ్చింతగా ఉండాలి?

**జవాబు:-** ఈ పాత ప్రపంచము యొక్క వినాశనము తప్పకుండా జరగాల్సిందేనని మీకు తెలుసు. శాంతి కొరకు ప్రయత్నిస్తూ ఉంటారు కానీ నరుడు ఒకటి తలిస్తే దైవం మరొకటి తలచినట్లు అవుతుంది. ఎంత ప్రయత్నించినా సరే ఈ నిశ్చితమైన విధిని తప్పించలేము. ప్రకృతి వైపరీత్యాలు మొదలైనవి కూడా సంభవించనున్నాయి. మేము ఈశ్వరీయ ఒడిని తీసుకున్నాము అని మీకు నషా ఉంది. ఏ సాక్షాత్కారాలైతే చూసారో, అవన్నీ ప్రాక్టికల్‌గా జరిగేదే ఉంది. అందుకే మీరు సదా నిశ్చింతగా ఉంటారు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. శరీర నిర్వహణార్థం కర్మలు చేస్తూ దేహీ-అభిమానులుగా ఉండే అభ్యాసం చేయాలి. ఎట్టి పరిస్థితిలోనూ ఏడవకూడదు మరియు దేహాభిమానంలోకి రాకూడదు.
2. శ్రీమతంపై స్వయం మరియు ఇతరుల యొక్క కళ్యాణం చేయాలి. సుపుత్రులుగా అయి తండ్రి పేరును ప్రఖ్యాతము చేయాలి.

## వరదానము:- వ్యర్థ సంకల్పాలను సమర్థములోకి పరివర్తన చేసి సహజయోగిగా అయ్యే సమర్థ ఆత్మ భవ

కొంతమంది పిల్లలు ఇలా ఆలోచిస్తూ ఉంటారు - నా పాత్ర అంతగా కనిపించటం లేదు, యోగము కుదరటమే లేదు, అశరీరిగా అవ్వటమే లేదు అని. ఇవి వ్యర్థ సంకల్పాలు. ఈ సంకల్పాలను పరివర్తన చేసి సమర్థ సంకల్పాలను చెయ్యండి - స్మృతి అనేది నా స్వధర్మము, నేనే కల్పకల్పపు సహజయోగిని, నేను యోగిగా అవ్వకపోతే ఇంకెవరు అవుతారు. ఏం చేయను, నా శరీరమైతే నడవలేకపోతోంది, ఈ పాత శరీరము పనికిరానిది... అని ఎప్పుడూ భావించకండి. వాహ్-వాహ్ అనే సంకల్పాలను చెయ్యండి, ఈ అంతిమ శరీరము యొక్క అద్భుతాన్ని గానం చెయ్యండి, అప్పుడు సమర్థత వచ్చేస్తుంది.

## స్లోగన్:- శుభ భావనల శక్తి అనేది ఇతరుల వ్యర్థ భావనలను కూడా పరివర్తన చెయ్యగలదు.

06-12-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - నేను మీకు మళ్ళీ రాజయోగాన్ని నేర్పించి రాజులకే రాజులుగా తయారుచేస్తాను, ఈ 'మళ్ళీ' అనే పదములోనే మొత్తం చక్రమంతా ఇమిడి ఉంది"**

**ప్రశ్న:-** తండ్రి కూడా శక్తివంతమైనవారే, అలాగే మాయ కూడా శక్తివంతమైనదే, ఇరువురి శక్తి ఏమిటి?

**జవాబు:-** తండ్రి మిమ్మల్ని పతితుల నుండి పావనులుగా తయారుచేస్తారు, పావనులుగా తయారుచేయడములో తండ్రి శక్తివంతమైనవారు, కావుననే తండ్రిని పతిత-పావనుడు, సర్వశక్తివంతుడు అని అంటారు. మాయ పతితులుగా చేయడములో శక్తివంతమైనది. సత్యమైన సంపాదనలో గ్రహచారం ఎలా కూర్చుంటుందంటే, దాని వలన లాభానికి బదులుగా నష్టం కలుగుతుంది. వికారాల వెనుక మాయ వెర్రివారిలా చేస్తుంది, అందుకే బాబా అంటారు - పిల్లలూ, దేహీ-అభిమానులుగా అయ్యే పురుషార్థం చేయండి.

**పాట:- మేము ఆ మార్గములో ప్రయాణించాలి...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. బుద్ధి లైన్ సదా క్లియర్‌గా ఉండాలి, దాని కొరకు దేహీ-అభిమానులుగా ఉండాలి. సత్యమైన సంపాదనలో మాయ ఏ రకంగానూ నష్టపర్చకుండా సంభాళించుకోవాలి.
2. కర్మేంద్రియాలతో ఎటువంటి వికర్మలనూ చేయకూడదు. ఇన్ష్యూర్ చేసుకున్న తర్వాత సేవను కూడా తప్పకుండా చేయాలి.

**వరదానము:- మాయను శత్రువుకు బదులుగా పాఠాన్ని నేర్పించే సహయోగిగా భావించి ఏకరసముగా ఉండే మాయాజీత్ భవ**

మాయ మీకు పాఠాన్ని నేర్పించేందుకే వస్తుంది, అందుకే గాభరా పడకండి, పాఠాన్ని నేర్చుకోండి. ఒక్కోసారి సహనశీలతా పాఠము, ఒక్కోసారి శాంతి స్వరూపముగా అయ్యే పాఠము, వీటిని పక్కా చేసేందుకే మాయ వస్తుంది. అందుకే మాయను శత్రువుకు బదులుగా తమ సహయోగిగా భావించండి, అప్పుడు గాభరాలో ఓడిపోరు, పాఠాన్ని పక్కా చేసుకుని అంగదుని సమానంగా అచలముగా అవుతారు. ఎప్పుడూ బలహీనులుగా అయ్యి మాయను ఆహ్వానించకండి, అప్పుడు అది ఇక వీడ్కోలు తీసుకుంటుంది.

**స్లోగన్:- ప్రతి సంకల్పములోనూ దృఢత యొక్క మహానత ఉన్నట్లయితే సఫలత లభిస్తూ ఉంటుంది.**

07-12-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - పాత ప్రపంచం నుండి మమకారాన్ని తొలగించి సేవ చేసే ఉత్సాహాన్ని ఉంచండి, ఉల్లాసముగా ఉండండి, సేవలో ఎప్పుడూ అలసిపోకూడదు"

**ప్రశ్న:-** ఏ పిల్లలకైతే జ్ఞానం యొక్క నషా ఎక్కి ఉంటుందో, వారి గుర్తులు ఏమిటి?

**జవాబు:-** వారికి సేవ పట్ల చాలా-చాలా అభిరుచి ఉంటుంది. వారు సదా మనసా మరియు వాచా సేవలో తత్పరులై ఉంటారు. అందరికీ తండ్రి పరిచయాన్ని ఇచ్చి ఋజువును చూపిస్తారు. రాజ్యాధికారాన్ని స్థాపన చేసేందుకు సహనం చేయాల్సి వచ్చినా సహనం చేస్తారు. తండ్రికి పూర్తి-పూర్తి సహాయకులుగా అయి భారత్‌ను స్వర్గంగా తయారుచేసే సేవను చేస్తారు.

**పాట:- మాతా ఓ మాతా, నీవు అందరి భాగ్యవిధాత...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. బుద్ధియోగాన్ని ఒక్క తండ్రిపై పెట్టుకోవాలి, మన్మనాభవ అనే గారడి మంత్రం ద్వారా ఈ ప్రపంచాన్ని స్వర్గంగా తయారుచేయాలి.
2. సేవలో ఎప్పుడూ అలసిపోకూడదు. స్థూల సేవతోపాటు ఆత్మిక సేవను కూడా చేయాలి. మన్మనాభవ మంత్రాన్ని అందరికీ గుర్తు తెప్పించాలి.

## వరదానము:- తండ్రి సమానంగా ప్రతి ఆత్మ పట్ల కృప మరియు దయను చూపించే మాస్టర్ దయార్ద్రహృదయ భవ

ఏ విధంగా తండ్రి దయార్ద్రహృదయులో, అలా పిల్లలైన మీరు కూడా అందరిపై కృప మరియు దయను చూపిస్తారు ఎందుకంటే తండ్రి సమానంగా నిమిత్తులై ఉన్నారు. బ్రాహ్మణ ఆత్మకు ఎప్పుడూ ఏ ఆత్మ పట్ల ద్వేషము కలగదు. వారు కంసుడైనా కావచ్చు, జరాసంధుడైనా కావచ్చు లేక రావణుడైనా కావచ్చు - ఎవరైనా కానీ దయార్ద్రహృదయుడైన తండ్రి పిల్లలు ద్వేషించరు. పరివర్తనా భావనను, కళ్యాణ భావనను పెడతారు ఎందుకంటే ఎంతైనా మన పరివారము, పరవశులై ఉన్నారు, పరవశులైన వారి పట్ల ద్వేషము కలగదు.

## స్లోగన్:- మాస్టర్ జ్ఞానసూర్యునిగా అయ్యి శక్తుల రూపీ కిరణాల ద్వారా బలహీనత రూపీ చెత్తను భస్మము చేయండి.

## "మధురమైన పిల్లలూ - ఇక్కడ ధారణ చేసి ఇతరుల చేత కూడా తప్పకుండా చేయించాలి, పాస్ అయ్యేందుకు మాత-పితల సమానంగా అవ్వాలి, ఏదైతే వింటారో దానిని వినిపించాలి కూడా"

**ప్రశ్న:-** పిల్లలలో ఏ శుభకామన ఉత్పన్నము అవ్వడము కూడా మంచి పురుషార్థానికి గుర్తు?

**జవాబు:-** ఒకవేళ పిల్లలలో – మేము మాత–పితలను అనుసరించి సింహాసనంపై కూర్చుంటాము అన్న శుభకామన ఉన్నట్లయితే ఇది కూడా ఎంతో మంచి ధైర్యమే. ఎవరైతే – బాబా, మేమైతే పూర్తి పరీక్షను పాసవుతాము అని అంటారో అది కూడా శుభం పలకడమే. దీని కొరకు పురుషార్థము కూడా అంత తీవ్రంగా చేయాలి.

**పాట:- మా తీర్థాలు అతీతమైనవి...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. శివబాబా ఇంటికి అవ్యభిచారీ యాత్రికులుగా అయి యోగబలముతో వికర్మలను దగ్ధం చేసుకోవాలి. జ్ఞానాన్ని స్మరిస్తూ అపారమైన సంతోషములో ఉండాలి.
2. తండ్రి సమానంగా సింహాసనాధికారులుగా అవ్వాలనే శుభకామనను ఉంచుతూ తండ్రిని పూర్తిగా అనుసరించాలి.

**వరదానము:- శీతలాదేవిగా అయ్యి సర్వ కర్మేంద్రియాలను శీతలముగా, శాంతముగా తయారుచేసే స్వరాజ్య అధికారీ భవ**

ఎవరైతే స్వరాజ్య అధికారీ పిల్లలు ఉంటారో, వారిని ఏ కర్మేంద్రియము మోసగించలేదు. ఎప్పుడైతే మోసగించే చంచలత సమాప్తమవుతుందో, అప్పుడు స్వయం శీతలా దేవిగా అవుతారు మరియు అన్ని కర్మేంద్రియాలు కూడా శీతలమవుతాయి. శీతలా దేవికి ఎప్పుడూ క్రోధము రాదు. క్రోధము లేదు కానీ కొంచెము అధికారదర్పమైతే ఉంచాల్సి వస్తుంది అని చాలా మంది అంటారు. కానీ అధికారదర్పము కూడా క్రోధము యొక్క అంశమే. కావున ఎక్కడైతే అంశముంటుందో, అక్కడ వంశము ఉత్పన్నమవుతుంది. మీరు శీతలా దేవీలు మరియు శీతలా దేవులు, అందుకే స్వప్నములో కూడా క్రోధము మరియు అధికారదర్పము యొక్క సంస్కారాలు ఇమర్జ్ అవ్వకూడదు.

**స్లోగన్:- ఆజ్ఞాకారీ పిల్లలు స్వతహాగానే ఆశీర్వాదాలకు పాత్రులుగా అవుతారు, వారికి ఆశీర్వాదాలను యాచించాల్సిన అవసరముండదు.**

09-12-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - ఒక్క తండ్రితో సత్యమైన ప్రేమ ఉన్నట్లయితే తండ్రి మిమ్మల్ని తమతోపాటు ఇంటికి తీసుకువెళ్తారు, అన్ని పాపాల నుండి ముక్తులను చేస్తారు, స్వర్గాధిపతులుగా చేస్తారు"

**ప్రశ్న:-** మిమ్మల్ని మీరు సంతోషంగా ఉంచుకునేందుకు ఏ ముఖ్యమైన ధారణ కావాలి?

**జవాబు:-** ఎప్పుడైతే మీతో మీకు ఆత్మిక సంభాషణ చేయడం వస్తుందో, అప్పుడే సంతోషములో ఉండగలుగుతారు. ఏ వస్తువు పట్ల ఆసక్తి ఉండకూడదు. కడుపుకు రెండు రొట్టెలు లభిస్తే చాలు – ఇటువంటి అనాసక్త వృత్తి యొక్క ధారణ ఉండాలి, అప్పుడే హర్షితముగా ఉంటారు. జ్ఞానాన్ని మననం చేస్తూ స్వయాన్ని హర్షితంగా ఉంచుకోండి. మీరు కర్మయోగులు, కర్మలు చేస్తూ, ఇంటి పనులు చేస్తూ, భోజనం మొదలైనవి చేస్తూ కూడా తండ్రిని స్మృతి చేయండి. స్వదర్శన చక్రము బుద్ధిలో తిరుగుతూ ఉండాలి, అప్పుడు ఎంతో సంతోషము ఉంటుంది.

**పాట:- వారు మా నుండి దూరము కారు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. నడుస్తూ–తిరుగుతూ లైట్‌హౌస్‌గా అయి అందరికీ దారిని చూపించాలి. అన్ని ఆశలను వదిలి ఒక్క తండ్రి స్మృతిలో ఉండాలి. తండ్రి నుండి సలహా తీసుకుంటూ ఉండాలి.
2. జ్ఞాన విషయాలలోనే రమిస్తూ ఉండాలి. మీతో మీరు మాట్లాడుకుంటూ ఉండాలి. స్వదర్శన చక్రాన్ని తిప్పుతూ సదా హర్షితముగా ఉండాలి.

## వరదానము:- యోగము అనే ఎండలో అశ్రువుల ట్యాంక్‌ను ఎండిపోయేలా చేసి ఏడుపు ప్రూఫ్‌గా అయ్యే సుఖ స్వరూప భవ

కొందరు పిల్లలు అంటారు – ఫలానావారు దుఃఖమునిచ్చారు కావున ఏడుపు వచ్చింది. కానీ వారు ఇస్తున్నారు సరే, మీరెందుకు తీసుకుంటారు? వారి పని ఇవ్వటము, మీరు తీసుకోనే తీసుకోకండి. పరమాత్మ పిల్లలు ఎప్పుడూ ఏడవలేరు. ఏడుపు సమాప్తము. కనుల ద్వారా ఏడ్వడము ఉండకూడదు, మనసు ద్వారా ఏడ్వడము ఉండకూడదు. ఎక్కడైతే సంతోషము ఉంటుందో, అక్కడ ఏడుపు ఉండదు. సంతోషము లేక ప్రేమ యొక్క అశ్రువులను ఏడుపు అని అనరు. కావున యోగమనే ఎండలో అశ్రువుల ట్యాంక్‌ను ఎండిపోయేలా చేయండి, విఘ్నాలను ఆటగా భావించండి, అప్పుడు సుఖ స్వరూపులుగా అవుతారు.

## స్లోగన్:- సాక్షీగా ఉంటూ పాత్రను అభినయించే అభ్యాసం ఉన్నట్లయితే టెన్షన్ నుండి దూరంగా స్వతహాగా అటెన్షన్‌లో ఉంటారు.

10-12-23 ప్రాతః మురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్ - 23-02-97 మధువనం

## "సహచరుడిని తోడుగా పెట్టుకొని సాక్షీ మరియు సంతోషము అనే సింహాసనాధికారులుగా ఉండండి"

- ఈ రోజు విశ్వ కళ్యాణకారి తండ్రి విశ్వములో నలువైపుల ఉన్న పిల్లలను చూసి హర్షిస్తున్నారు.
- వర్తమాన సమయములో విశ్వానికి పిల్లలైన మీ ద్వారా ఈ సేవ యొక్క అవసరముంది, అదేమిటంటే – ముఖము ద్వారా, నయనాల ద్వారా, రెండు మాటల ద్వారా ప్రతి ఆత్మ యొక్క దుఃఖాన్ని దూరం చేసి సంతోషాన్ని ఇవ్వండి. మిమ్మల్ని చూడటంతోనే సంతోషపడాలి, అందుకే సంతోషకరమైన ముఖము మరియు సంతోషకరమైన మూర్తి సదా ఉండాలి ఎందుకంటే మనసులోని సంతోషము ముఖము ద్వారా స్పష్టంగా కనిపిస్తుంది.
- మిమ్మల్ని ఎవరైనా అవమానపరిచేవారైనా, మిమ్మల్ని వ్యాకులపరిచి మీ సాక్షీ స్థితి అనే గౌరవము నుండి కిందకు దించేసేవారైనా కానీ, మీరు సాక్షీ స్థితి అనే సీట్ నుండి కిందకు రాకండి. కిందకు వచ్చేస్తారు, అందుకే సంతోషము తగ్గిపోతుంది.
- బాప్‌దాదా తోడుగా ఉన్నట్లయితే సాక్షీతనమనే సీట్ సదా దృఢంగా ఉంటుంది. ఒకటే పురుషార్థము చెయ్యండి – సాక్షీ మరియు సంతోషము అనే సింహాసనాధికారులుగా ఉండాలి. ఈ సింహాసనాన్ని ఎప్పుడూ వదలకూడదు.

### వరదానము:- పరిశీలించే మరియు నిర్ణయించే శక్తి ద్వారా సేవలో సఫలతను ప్రాప్తి చేసుకునే సఫలతామూర్త భవ

ఎవరైతే పరిశీలనా శక్తి ద్వారా తండ్రిని, స్వయాన్ని, సమయాన్ని, బ్రాహ్మణ పరివారాన్ని మరియు తమ శ్రేష్ఠ కర్తవ్యాన్ని గుర్తించి, ఎలా తయారవ్వాలి మరియు ఏం చెయ్యాలి అని నిర్ణయిస్తారో, వారే సేవ చేస్తూ, కర్మలు మరియు సంబంధ–సంపర్కాలలోకి వస్తూ సదా సఫలతను ప్రాప్తి చేసుకుంటారు. మనసా–వాచా–కర్మణా అన్ని రకాల సేవలలో సఫలతామూర్తులుగా అయ్యేందుకు ఆధారము – పరిశీలించే మరియు నిర్ణయించే శక్తి.

### స్లోగన్:- జ్ఞాన-యోగముల లైట్-మైట్‌తో సంపన్నముగా అయినట్లయితే ఎటువంటి పరిస్థితినైనా క్షణములో దాటివేస్తారు.